క్లుప్తంగా

నేడు తాగునీటి సరఫరా నిలిపివేత

నల్లగొండ టూటౌన్ : పానగల్‌లోని మున్సిపాలిటీ పంప్‌హౌజ్ వద్ద మోటార్లు మార్చుతున్నందున గురువారం నల్లగొండ పట్టణంలోని పలు కాలనీలకు తాగు నీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. లైన్‌వాడ, ఆర్పీ రోడ్, తులసీనగర్, పద్మావతీ కాలనీ, రామగిరి, గాంధీనగర్, ఆర్టీసీ కాలనీ, విద్యానగర్, పానగల్, లెప్రసీ కాలనీ, శేషమ్మగూడెం కేశరాజుపల్లి, సంజయ్‌గాంధీ నగర్, అమూల్యకాలనీ, శ్రీనగర్ కాలనీ, అలివేలు మంగాపురం, శ్రీరాంనగర్, రామకృష్ణనగర్, రవీంద్రనగర్, తిరుమలనగర్, బండారు గార్డెన్స్, గిరికబావి గూడెం ప్రాంతాల్లో నీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. 13వ తేదీన నీటి సరఫరా ఉంటుందని పట్టణ ప్రజలు సహకరించాలని కోరారు.

‘తప్పుడు ప్రచారం సరికాదు’

కనగల్ : మండల పరిధిలోని దర్వేశిపురం(పర్వతగిరి) శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి దేవస్థానంలో ఎలాంటి నోటిఫికేషన్ లేకుండా పోస్టులను భర్తీ చేస్తున్నట్లు కొన్ని పత్రికల్లో, సోషల్ మీడియాలో వస్తున్న వార్తల్లో వాస్తవం లేదని ఆలయ ఈఓ జల్లేపల్లి జయరామయ్య తెలిపారు. బుధవారం ఆలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మట్లాడారు. కొందరు వ్యక్తులు కావాలని తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలాంటి నియామకం జరగాలన్నా కమిషనర్ ఉత్తర్వుల మేరకే నోటిఫికేషన్ జారీ చేసి పోస్టులను భర్తీ చేస్తామన్నారు.

21న కాళికామాత బోనాలు

నకిరేకల్ : మున్సిపాలిటీ కేంద్రంలోని సంతోష నగర్‌లో వెలిసిన శ్రీ స్వయంభూ కాళికామాత ఆలయంలో ఈ నెల 21 నిర్వహించనున్న ఆషాఢ మాస బోనాల పండుగ ప్రచార కరపత్రాలను బుధవారం ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు బ్రహ్మదేవర రవిశంకర్ విడుదల చేశారు. కార్యక్రమంలో కొండేటి శ్రీను, దికొండ ప్రకాష్, ఉయ్యాల శ్రీనివాస్, పల్లేర్ల యాదగిరి, నాగయ్య, దాసరి రామచంద్రయ్య, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడిగా చింతా ముత్యాల్‌రావు



నియామకపత్రం అందజేస్తున్న నాయకులు

నల్లగొండ టూటౌన్ : బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నల్లగొండ పట్టణానికి చెందిన చింతా ముత్యాల్‌రావును నియమిస్తూ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ ఉత్తర్వులు జారీ చేశారు. బుధవారం నల్లగొండలోని బీజేపీ కార్యాలయంలో చింతా ముత్యాల్‌రావుకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి మాదగాని శ్రీనివాస్‌గౌడ్ నియామక పత్రం అందజేశారు.

రైతుల రుణాలు మాఫీ చేయాలని వినతి

చిట్యాల : రైతులకు రెండు లక్షలలోపు రుణాలను ప్రభుత్వం మాఫీ చేయాలని కోరుతూ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు ఐతరాజు నరసింహ ఆధ్వర్యంలో బుధవారం రైతు సంఘం నాయకులు తహసీల్దార్ కృష్ణకు వినతిపత్రం సమర్పించారు. అర్రూరి రమేష్, లడే రాములు, సుర్కంటి బుచ్చిరెడ్డి, శంకరయ్య, కోనేటి రాములు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

నకిరేకల్ : విద్యారంగ సమస్యలను ప్రభుత్వ పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకారపు నరేష్, కమ్మంపాటి శంకర్ కోరారు. నకిరేకల్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జరిగిన స్వాగత సభలో వారు పాల్గొని మాట్లాడారు. పెండింగ్ స్కాలర్ షిప్, ఫీజు రియింబర్స్‌మెంట్ విడుదల చేయాలని కోరుతూ గురువారం చేపట్టిన చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ముస్కు రవీందర్, మహేష్ పాల్గొన్నారు.

కాలనీలను పరిశీలించిన ఎంపీడీఓ

సాక్షి ఎఫెక్ట్..

రామగిరి(నల్లగొండ): పారిశుద్ధ్యంపై పట్టింపేది అనే శీర్షికతో సాక్షి దినపత్రికలో బుధవారం ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. తిప్పర్తి ఎంపీడీఓ వెంకటేశ్వరరెడ్డి బుధవారం తిప్పర్తిలోని పలు కాలనీల్లో పర్యటించారు. డ్రెయినేజీలు, చెత్త డంపింగ్ చేసే ప్రాంతాలను పరిశీలించారు. రోడ్లపై మురుగును శుభ్రం చేయాలని గ్రామ పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు.

ఎన్‌సీసీ ప్రవేశ పరీక్ష

శాలిగౌరారం: మండలంలోని వల్లాల ప్రభుత్వ మోడల్ స్కూల్‌లో ఎన్‌సీసీలో ప్రవేశానికి బుధవారం నల్లగొండకు చెందిన ఎన్‌సీసీ 31 తెలంగాణ బెటాలియన్ ఆధ్వర్యంలో ఆర్మీ అధికారులు అర్హత పరీక్ష నిర్వహించారు. దేహధారుఢ్య, రాత పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన 45 మంది విద్యార్థులను ఎన్‌సీసీకి ఎంపిక చేశారు. ఆర్మీ సుబేదార్ చంకూర్‌సింగ్, హవల్దార్ మహ్మద్ ఇబ్రహీం, పాఠశాల ప్రిన్సిపాల్ రాగిణి, పాఠశాలకు చెందిన అసోసియేట్ ఎన్‌సీసీ అధికారి శీలం భద్రయ్య పాల్గొన్నారు.

బి.వెల్లంల హైస్కూల్‌కు మహర్దశ



బి. వెల్లంల హైస్కూల్



పాఠశాల ఆవరణలో వేసిన సీసీ రోడ్డు

- రోల్‌మోడల్‌గా తయారు చేయాలని మంత్రి కోమటిరెడ్డి ఆదేశాలు
- పాఠశాల అభివృద్ధికి రూ.30 లక్షలు మంజూరు
- కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దుతున్న అధికారులు

నార్కట్‌పల్లి : ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలను రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేస్తోంది. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచి నాణ్యమైన విద్య అందించేలా కృషి చేస్తోంది. అన్ని రకాల మౌలిక వసతులు కల్పించి విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యనభ్యసించేలా ప్రత్యేక ప్రణాళిక రూపొందించింది. ఈ కార్యక్రమంలో భాగంగా నార్కట్‌పల్లి మండలంలోని బి.వెల్లంల పాఠశాల అభివృద్ధిపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు.



నిర్మాణంలో ఉన్న డైనింగ్ హాల్

సొంత గ్రామంపై ఉన్న అభిమానంతో..

నార్కట్‌పల్లి మండలంలోని బి.వెల్లంల గ్రామ పాఠశాలలో రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గత నెల 14వ తేదీన స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశంతో కలిసి హైస్కూల్ విద్యార్థులకు నోట్‌బుక్స్, యూనిఫామ్ పంపిణీ చేశారు. ఆ సమయంలో మంత్రి తన సొంత గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేసి ప్రజల రుణం తీర్చుకోవాలని సంకల్పించారు. దీంతో హైస్కూల్‌ను పూర్తిగా పరిశీలించారు. హైస్కూల్‌ను నెల రోజుల్లో జిల్లాలో రోల్ మోడల్ పాఠశాలగా తయారు చేయాలని, అందుకు అమ్మ ఆదర్శ కమిటీ ద్వారా పనులు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. మంత్రి ఆదేశాల మేరకు మరుసటి రోజు నుంచి పాఠశాలలో అభివృద్ధి పనులు ప్రారంభించారు.

పాఠశాలలో ప్రత్యేక వసతులు

దాదాపు రూ.30 లక్షల నిధులతో బి.వెల్లంల పాఠశాలను కార్పొరేట్ పాఠశాల తరహాలో అభివృద్ధి చేస్తున్నారు. బాలురు, బాలికలకు వేర్వేరుగా బాత్‌రూమ్‌లు, పాఠశాల ఆవరణలో సీసీ రోడ్డు, డైనింగ్ హాల్, క్రీడా ప్రాంగణం, తరగతి గదుల్లో ప్రత్యేక చైర్స్, గోడలపై బొమ్మలు, పాఠశాల ఆవరణలో గ్రీనరీ ఏర్పాటు చేస్తున్నారు. మరో పది రోజుల్లో పనులు పూర్తికానున్నాయని పనులను పర్యవేక్షించే అధికారులు తెలిపారు. ఈ పాఠశాలను చూస్తే ఆ గ్రామంలోని విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపించే ఆలోచన మానుకుంటారేమో అనిపిస్తుంది.

కోమటిరెడ్డి కుటుంబం సహకారంతోనే అభివృద్ధి



కోమటిరెడ్డి కుటుంబం దాదాపు 25 ఏళ్ల నుంచి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్నారు. గ్రామంలో ఎందరో విద్యావంతులు, ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో మా గ్రామానికి ఇద్దరు సీఎంలు వచ్చారు. పాఠశాలలో అభివృద్ధి పనులు పూర్తయితే మా గ్రామం రోల్ మోడల్‌గా మారుతుంది.

–బత్తుల ఉషయ్య, గ్రామస్తుడు

ప్రత్యేక పాఠశాలగా అభివృద్ధి చేస్తున్నాం



మంత్రి కోమటిరెడ్డి ఆదేశాల మేరకు బి.వెల్లంల హైస్కూల్‌లో దాదాపు రూ.30 లక్షలతో అభివృద్ధి పనులు చేస్తున్నాం. త్వరలో అన్ని పనులు పూర్తవుతాయి. జిల్లాలోనే ప్రత్యేక పాఠశాలగా అభివృద్ధి చేస్తున్నాం.

–మహేష్ పీఆర్ డీఈ

ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా



ధర్నా చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

చండూరు : ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఆర్డీఓ కార్యాలయం ఎదుట ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు గడ్డం నవీన్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలు సమస్యలకు నిలయాలుగా మారాయని అన్నారు. విద్యార్థులకు సరిపడా మంచినీరు, మరుగుదొడ్లు, బెంచీలు లేక నానా అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి ఇరిగి ప్రవీణ్, మండల కార్యదర్శి కురుపాటి పరమేష్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి కొండ్రెడ్డి సాయి, ఏఐఎస్ఎఫ్ నాయకులు నిఖిల్, పవన్, సాయి, సైదులు, చందు, రవి, పందు, మహేష్, లింగస్వామి, చరణ్, చింటూ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు



తాటికల్ జెడ్పీ హైస్కూల్‌లో సన్మానం పొందిన ఉపాధ్యాయులు

నకిరేకల్ : ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలని మండల విద్యాధికారి మేకల నాగయ్య అన్నారు. తాటికల్ గ్రామంలోని జెడ్పీ హైస్కూల్‌లో ఇటీవల బదిలీ, పదోన్నతిపై వెళ్లిన ఉపాధ్యాయులకు బుధవారం నిర్వహించిన వీడ్కోలు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వృత్తిలో చిత్తశుద్ధి అంకితభావంతో పనిచేసినప్పుడే సరైన గుర్తింపు లభిస్తుందన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ముశం పుష్పలత, పల్స జయమ్మ, నిమ్మజెట్టి భిక్షమయ్య, పెండెం శ్రీనివాస్‌లను సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రజ్ఞాపురం వెంకన్న పండుగ తిరుమలయ్య, మోసంగి హరీష్‌చంద్ర, మార్త రాములు, సాగర్ల సత్తయ్య, నర్రా వెంకట్‌రెడ్డి, కోటయ్య, జానయ్య, పద్మ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి మంత్రి ఆర్థికసాయం

కనగల్ : మండల పరిధిలోని దోరెపల్లి గ్రామానికి చెందిన మల్లేపల్లి పెద్ద రాంరెడ్డి అనారోగ్యంతో మృతిచెందాడు. బుధవారం ఆయన మృతదేహాన్ని కిసాన్ సెల్ జిల్లా కన్వీనర్, పగిడిమర్రి మాజీ సర్పంచ్ గోలి జగాల్‌రెడ్డి సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబానికి మంత్రి కోమటిరెడ్డి పంపిన రూ.20వేల నగదు అందజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు మల్లేపల్లి వీరసేనరెడ్డి, ఉపాధ్యక్షుడు పోలిశెట్టి సత్తయ్య, మారగోని సైదులు, బైరగోని శేఖర్‌గౌడ్, ఏమిరెడ్డి రవీందర్‌రెడ్డి, సుంకిరెడ్డి వెంకట్‌రెడ్డి, మన్నెం శ్రీను, దేప నర్సిరెడ్డి, బైరగోని భిక్షం, మన్నెం మల్లేష్, సుంకిరెడ్డి నర్సిరెడ్డి తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి



ధర్నా చేస్తున్న ఆశా వర్కర్లు

శాలిగౌరారం: తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ మండలంలోని ఆశా వర్కర్లు మండల కేంద్రంలోని పీహెచ్‌సీ ఎదుట బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్ల యూనియన్ ప్రతినిధులు మాట్లాడుతూ ఆశా వర్కర్లకు కనీస వేతనంగా రూ.26 వేలు ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేశారు. ఎన్‌హెచ్ఎం స్కీంను రక్షించి బడ్జెట్ పెంచాలని, ఆశాలకు నష్టం కలిగించే పరీక్షలను రద్దు చేయాలని, అర్హత కలిగిన ఆశా వర్కర్లకు ఏఎన్ఎంలుగా అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం మండల వైద్యాధికారి సూర్యశిల్పకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆశా వర్కర్ల యూనియన్ మండల అధ్యక్షురాలు నవనీత, ఉపాధ్యక్షురాలు సైదమ్మ, కార్యదర్శి రేణుక, ప్రతినిధులు లక్ష్మి, మాధవమ్మ, సైదమ్మ, పార్వతమ్మ, జ్యోతి, మాధవి, కవిత తదితరులు పాల్గొన్నారు.

యోగా వార్షికోత్సవం



యోగాసనాలు వేస్తున్న మహిళలు

నల్లగొండ టూటౌన్ : నల్లగొండ పట్టణంలోని శ్రీనగర్ కాలనీలో ఆర్యన్స్ మహిళా యోగా సెంటర్ ప్రథమ వార్షికోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. యోగా గురూజీ సంధ్య మాట్లాడుతూ మహిళలు యోగా నేర్చుకోవడం ద్వారా వివిధ అనారోగ్య సమస్యలను అధిగమించవచ్చన్నారు. అనంతరం మహిళలు యోగా విన్యాసాలు చేశారు. ముందుగా యోగా సాధకురాలు చొక్కారపు మాధవి బుద్ధుడి విగ్రహానికి నివాళులర్పించారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ



స్టడీ మెటీరియల్ అందిస్తున్న ఫౌండేషన్ సభ్యులు

చిట్యాల: ఆరెగూడెం ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు దశమి ఫౌండేషన్ వారు బుధవారం రెండు జతల స్కూల్ యూనిఫామ్, నోట్‌బుక్స్, జామెట్రీ బాక్స్, స్కూల్‌బ్యాగులను అందజేశారు. దశమి కంపెనీ ప్రతినిధులు టి.సురేంద్రబాబు, బి.కరుణాకర్‌రెడ్డి, ఎం.జగదీష్, ప్రధానోపాధ్యాయుడు పి.సుధాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు అరుణ, విజయసారథి, మహేశ్వరి పాల్గొన్నారు.

వర్షాలు కురవాలని బొడ్రాయికి పూజలు



కప్పకాముడు ఆడుతున్న మహిళలు

నార్కట్‌పల్లి : వర్షాలు కురవాలని కోరుతూ మండలంలోని బి.వెల్లంల గ్రామంలో బుధవారం మహిళలు కప్పకాముడు ఆడారు. బొడ్రాయికి, గ్రామ దేవతలకు జలాభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో అండాలు, సోమనబోయిన వెంకటమ్మ, సైదమ్మ, లక్ష్మమ్మ, శ్రీలక్ష్మి, వంగాల యాదమ్మ, పావని తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన విద్యార్థులు

మర్రిగూడ : పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ పాటుపడాలని ప్రధానోపాధ్యాయుడు ఉడావత్ లచ్చిరాం అన్నారు. బుధవారం మండలంలోని దామెరభీమనపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో కలిసి మొక్కలను నాటి మాట్లాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కొండ శ్రీను, మంజులత పాల్గొన్నారు.

అంగన్‌వాడీ సిబ్బంది నిరసన

నల్లగొండ టౌన్ : అంగన్‌వాడీ ఉద్యోగులకు తక్కువ రిటైర్మెంట్ బెనిఫిట్‌లు ఇస్తూ ఇంటికి పంపించడానికి తెచ్చిన జీఓ 10 ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.విజయలక్ష్మి మాట్లాడుతూ సమ్మె కాలంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యక్షురాలు సరిత, ప్రధాన కార్యదర్శి కె.సముద్రమ్మ, కె.సునంద, అనిత, మణిరూప, ప్రమీల, ప్రకృతాంబ, రత్న, లక్ష్మి,రాజు, నర్సింహ, సత్యనారాయణ పాల్గొన్నారు.

రైతుల సమస్యలపై సర్వే

మర్రిగూడ : కౌలు రైతులకు ప్రభుత్వం రుణ గుర్తింపు కార్డులు ఇవ్వాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు బండ శ్రీశైలం అన్నారు. బుధవారం మండలంలోని తమ్మడపల్లి, తిరగండ్లపల్లి గ్రామాల్లో కౌలు రైతుల సమస్యలపై సర్వే నిర్వహించారు. కౌలు రైతులకు పంట రుణాలు, రైతు భరోసా అందజేయాలన్నారు. ఏర్పుల యాదయ్య, నీలకంఠం రాములు, కొట్టం యాదయ్య, చల్లం ముత్యాలు, కాగు వెంకటయ్య, జంగయ్య, ఎల్లయ్య, మల్లయ్య, రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

జాతీయ మత్స్య దినోత్సవం

నకిరేకల్ : మండలంలోని నోముల గ్రామ మత్స్య సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం జాతీయ మత్స్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అడహక్ కమిటీ చీఫ్ ప్రమోటర్ సొసైటీ అధ్యక్షుడు కనుకు వెంకటనారాయణ సంఘం జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో దాసరి భిక్షపతి, రమేష్, దేశకాని వేణు, వెంకన్న, నాగరాజు, ప్రణీత్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

పండ్లు పంపిణీ

నల్లగొండ టౌన్ : ప్రవాస భారతీయుడు మిదరమెట్ల శ్రీరామ్ పుట్టిన రోజు సందర్భంగా బుధవారం మదర్‌థెరిస్సా హోం, శాంతి మహిళా మండలి వృద్ధుల ఆశ్రమం, చారుమతి చైల్డ్‌కేర్ సెంటర్‌లలో శ్రీరామ్ తల్లిదండ్రులు గిరిప్రసాద్–చైత్రిక ఆర్థిక సహకారంతో బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పోలోజు నారి, సింగం ప్రవీణ్, సామ ప్రభాకర్‌రెడ్డి వెంకట్, పిచ్చమ్మ పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



నల్లగొండ టౌన్ : భాస్కర్ టాకీస్ అడ్డాలో నిరసన తెలియజేస్తున్న కార్మికులు



తిప్పర్తి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న సీఐటీయూ నాయకులు



మునుగోడు : నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు



మర్రిగూడ మండల కేంద్రంలో..

నల్లగొండ టౌన్ : కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు పోతె సత్యనారాయణ, అద్దంకి నర్సింహ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం కార్మికుల డిమాండ్స్ డే సందర్భంగా స్థానిక భాస్కర్ టాకీస్ అడ్డాలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, అంగన్‌వాడీ, ఆశ, మధ్యాహ్న భోజన కార్మికులు, ఐకేపీ వీఓఏలు, వైద్య శాఖలో పనిచేస్తున్న వారిని కార్మికులుగా గుర్తించి చట్టాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. సాగర్ల మల్లయ్య, సైదులు, కస్తురాజు రాములు, బుజ్జి, రామచంద్రయ్య, ఎండీ సలీం, అంజయ్య, రాజయ్య, యాదయ్య, శ్రీను, లవయ్య, రూప, కమల, శారత, విజయ, నాగయ్య, రాములు పాల్గొన్నారు.

తిప్పర్తిలో..

రామగిరి(నల్లగొండ): ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని సీఐటీయూ తిప్పర్తి మండల కన్వీనర్ భీమగాని గణేశ్ డిమాండ్ చేశారు. కార్మికుల డిమాండ్స్ డే సందర్భంగా బుధవారం తిప్పర్తి మండలంలో సీఐటీయూ ఆధ్వర్యంలో మార్కెట్ యార్డు నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేసి తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. మంత్రాల మంగమ్మ, పాలడుగు, చంద్రయ్య, పార్వతమ్మ, నరల వెంకన్న, శ్రీనివాసచారి, నరసింహ, పరమేష్, రాజేశ్వరి, నాగమ్మ, దానమ్మ, పుష్ప, నీలమ్మ, భిక్షం, సత్తయ్య, కాసాని సైదులు, రమేష్, ఇమామ్, పద్మ, సైదమ్మ, వెంకన్న, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనం రూ. 26వేలు అందించాలి

మునుగోడు: గ్రామ పంచాయతీ కార్మికులకు నెలకు కనీస వేతనం రూ.26 వేలు అందించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ మండల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు ఆధ్వర్యంలో సీఐటీయూ నాయకులు బుధవారం మునుగోడు అంబేద్కర్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముత్యాలు మాట్లాడుతూ మల్టీ పర్పస్ విధానం రద్దు చేయడంతో పాటు పండుగలకు సెలవులు ఇవ్వాలని కోరారు. సాగర్ల మల్లేష్, రెడ్డిమల్ల యాదగిరి, ఎర్ర అరుణ, పెద్దమ్మ, అండాలు, శంకర్, లక్ష్మి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

మర్రిగూడ : కార్మికులకు వ్యతిరేకంగా కేంద్రం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలని డిమాండ్ చేస్తూ కార్మికులు బుధవారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య, మట్టం భాగ్యమ్మ, వసంత, ఊరిపక్క లింగయ్య, మంజుల, ముత్తమ్మ, యాదమ్మ, భిక్షమయ్య, రమణమ్మ, భారతమ్మ, పద్మ, దుర్గమ్మ, నరసింహ, కలమ్మ, ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లిలో...

నాంపల్లి : అన్ని రంగాల కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు అందించాలని సీఐటీయూ నాంపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో కార్మికులు ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యురాలు కోరె లలిత, ఎదుల్ల సునీత, నీలిమ, కవిత, మరియమ్మ, ఈరమ్మ, రాములమ్మ, పార్వతమ్మ, రవితేజ, సైదాబేగం, సంతోష, అలివేలు తదితరులు పాల్గొన్నారు.

దిమ్మె కూల్చివేతపై పోలీసుల విచారణ

నల్లగొండ క్రైం : నల్లగొండ మండల పరిధిలోని దోనకల్ గ్రామంలో విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటుకోసం నిర్మిస్తున్న శంకుస్థాపన దిమ్మె కూల్చిన సంఘటనపై నల్లగొండ రూరల్ పోలీస్‌లు బుధవారం విచారణ నిర్వహించారు. అదే గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు హరీష్, సాయిలను పోలీస్‌లు విచారించారు. విషయం తెలుసుకునేందుకు పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన తమను ఎస్ఐ శివకుమార్ అనుమతించలేదని బీఆర్ఎస్ నాయకులు ఆరోపిస్తున్నారు. దీంతో ఎస్ఐ తీరుపై నిరసన చేపట్టేందుకు సిద్ధపడడంతో, తాము కేవలం అనుమానంతో పిలిచి విచారించామని ఎవరిని కొట్టలేదని సంబంధిత నాయకులకు వివరణ ఎస్ఐ ఇచ్చుకున్నారు. ఎప్పుడు పిలిచినా స్టేషన్‌కు వస్తామని రాయించుకున్న తర్వాత అరెస్టు చేసిన ఇద్దరిని పోలీసులు వదిలేశారు. ఈ విషయమై ఎస్ఐ శివకుమార్‌ను వివరణ కోరగా అనుమానంతో పిలిచి విచారించామని ఎవరినీ కొట్టలేదని తెలిపారు.

యూటీఎఫ్ సభ్యత్వ నమోదు

కట్టంగూర్ : అయిటిపాముల, కట్టంగూర్, ఈదులూరు, బొల్లేపల్లి ఉన్నత పాఠశాలల్లో బుధవారం టీఎస్ యూటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.రాజశేఖర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సైదులు ప్రారంభించారు. మిట్టపల్లి మురళయ్య, నర్రా సరళ, మండల అధ్యక్ష కార్యదర్శులు రాంమోహన్, కృష్ణ, కే.బద్రీనారాయణ, హనుమంతు, రాములు, వెంకన్న, నాగలక్ష్మి, వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

గోరింటాకు పండుగ







నల్లగొండ పట్టణంలోని కామేశ్వరరావు కాలనీలో పలువురు మహిళలు ఆషాఢ మాసం గోరింటాకు పండుగను బుధవారం ఘనంగా నిర్వహించుకున్నారు. వాసవీ మాతకు పూజలు నిర్వహించి గోరింటాకు చేతులకు పెట్టుకున్నారు.

–సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నల్లగొండ